క్లుప్తంగా

రుద్రసహిత నవగ్రహ యాగోత్సవాలు ప్రారంభం



శ్రీఅన్నపూర్ణ సమేత రామలింగేశ్వరస్వామి గ్రామోత్సవం

సామర్లకోట: స్థానిక ఐదు తూముల వద్ద కొలువైన శ్రీ అన్నపూర్ణ సమేత రామలింగేశ్వర స్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా గురువారం రుద్ర సహిత నవగ్రహ యాగోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఏటా ఆషాఢ మాసంలో నవగ్రహ యాగాలు నిర్వహిస్తున్నారు. పురవీధుల గుండా నంది వాహనంపై స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం చేశారు. ఈనెల 16వ తేదీ వరకు రుద్ర సహిత యాగోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ధర్మకర్త పరమానందగిరి స్వామి, అర్చకులు పెండ్యాల సుబ్రహ్మణ్యం చెప్పారు.

ఆధ్యాత్మికతతో ప్రపంచ శాంతి



ఉపవాస ప్రార్థనల్లో మాట్లాడుతున్న శామ్యూల్ సుదీప్

పెద్దాపురం: ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ పరిశుద్ధ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని క్రిస్టియన్ గాస్పల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు నంగిన శామ్యూల్ సుదీప్ అన్నారు. క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరాల్లో ఏటా నిర్వహించే ఉపవాస ప్రార్థనల్లో భాగంగా మండలంలోని దివిలి క్రీస్తు శాంతి ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో గురువారం సత్యానందం అధ్యక్షతన విరవ చర్చిలో ఉపవాస ప్రార్థనలు జరిగాయి. సీజీఎం వ్యవస్థాపకులు నంగిన శామ్యూల్ సుదీప్, మధ్యాహ్నం కె.జయ కుమార్, సాయంత్రం వంకా జాన్‌లు దైవ ప్రసంగం చేశారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళి



జగ్జీవనరామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పిఠాపురం: గొల్లప్రోలు నగర పంచాతీ అరుంధతీపేటలో గురువారం మాజీ ఉప రాష్ట్రపతి బాబూ జగ్జీవనరామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్ గంధం నాగేశ్వరరావు, సామాజిక కార్యకర్త గంధం చినబాబు తదితరులు మాజీ ఉప రాష్ట్రపతి జగ్జీవనరామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అరుంధతీ పేట సంఘం సభ్యులు, మనం మనఊరు మన గొల్లప్రోలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెండు టన్నుల పీడీఎస్ బియ్యం పట్టివేత



ఆనూరులో పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుంటున్న విజిలెన్స్ అధికారులు

పెద్దాపురం: మండలంలోని ఆనూరు గ్రామంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం రెండు టన్నుల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ అధికారులు శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనారాయణ బృందం జరిపిన దాడుల్లో ఈ సరుకును గుర్తించి 6ఎ కేసు నమోదు చేసినట్టు వారు తెలిపారు. గ్రామంలోని కొత్తపేటకు చెందిన సింగన సత్యనారాయణ అక్రమ రేషన్ బియ్యం నిల్వ ఉంచారని అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు రూ.83 వేల విలువైన 45 బ్యాగుల్లో రెండు టన్నుల బియ్యాన్ని నిల్వ చేసినట్టు గుర్తించి, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో జీవానందం, లోవ కుమార్, ఎంఎస్ఓ విజయకుమారి ఉన్నారు.

మరిడమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

పెద్దాపురం: మరిడమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్.రామ్మోహన రావు భక్తులకు ఏర్పాట్లు చేపట్టారు. సీఐ అబ్దుల్ నబీ పర్యవేక్షణలో ఎస్ఐ వెలుగుల సురేష్ బందోబస్తు నిర్వహించారు.

ఖరీఫ్‌కు ఖుషీఖుషీగా..

- పొలం పనుల్లో అన్నదాత బిజీ
- వెదజల్లు పద్ధతికి ప్రాధాన్యం
- మండలంలో 22వేల ఎకరాల్లో సాగు



పీజీ దేవంలో విత్తనాలు వెదజల్లుతున్న రైతు



వీకే రాయపురంలో దమ్ములు చేసుకుంటున్న రైతు

సామర్లకోట: నాలుగు రోజులుగా వానలు పడుతుండడం, గోదావరి కాలువకు నీరు విడుదల కావడంతో రైతులు ఖరీఫ్ వరి సాగుకు సిద్ధం అవుతున్నారు. ఇందులో భాగంగా రైతులు దమ్ములు చేసుకోవడం వరి నాట్లు వేసుకొవడంలో బీజీ బీజీగా ఉన్నారు. అనంతరం వెదజల్లు పద్ధతిలో విత్తనాలు చల్లుతున్నారు. కూలీల కొరత, కూలీ రేట్లు పెరగడంతో ఈ పద్ధతి అనుసరిస్తున్నారు. ఎకరానికి కనీసం పది మంది కూలీలకు ఆరు వేల రూపాయలు వ్యయం అవుతుంది. వెదజల్లు పద్ధతికైతే ఒకరు సరిపోతారు. 20 రోజుల నుంచే ఆర్బీకేల్లో వరి విత్తనాలు సిద్ధంగా ఉండడంతో రైతులు విత్తన శుద్ధి చేసుకుని పంటలకు సిద్ధమయ్యారు. వెదజల్లు పద్ధతిలో సాగు చేసి యంత్రాలతో కోతకు సిద్ధం కావడంతో ఎకరానికి సుమారు రూ.25 వేలు ఖర్చు అవుతుందని రైతులు తెలియజేస్తున్నారు. అలాగే వరి నాట్లు వేయడం, కూలీలతో వరి పంట కోత కోవడంతో ఎకరానికి రూ.35 వేలు అవుతుంది మండల పరిధిలో 22,250 వేల ఎకరాల్లో వరి సాగు జరుగుతుందని వ్యవసాయాధికారులు తెలియజేస్తున్నారు. సేంద్రియ వ్యవసాయంపై రైతులలో ఉత్సాహం ఉన్నా వ్యవసాయాధికారుల ప్రోత్సాహం కనిపించడం లేదనే విమర్శలు ఉన్నాయి. గొంచాల, అచ్చంపేట గ్రామాల్లో 25 శాతం వరకు రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు.

యంత్రీకరణ పద్ధతిలో..



ట్రాక్టర్లతో దమ్ములు చేయడం, వెదజల్లు పద్ధతిలో సాగు జరుగుతోంది. దాంతో రైతులకు కొంత మేరకు ఖర్చు తగ్గుతుంది. పంట పండిన తరువాత వరి కోత మిషన్లు అందుబాటులోనికి రావడంతో వాటితో కోతకు జరగడంతో వెంటనే ధాన్యం చేతికి వస్తుంది. ఈ మేరకు ప్రభుత్వం యంత్రాలను సబ్సిడీపై అందజేసింది.

– మలకల వరాలబాబు, రైతు, పీబీ దేవం

మండల పరిధిలో 80 శాతం వెదజల్లు పద్ధతే



మండల పరిధిలో 80 శాతం వరకు రైతులు వెదజల్లు పద్ధతికే మక్కువ చూపుతున్నారు. దీంతో సాగు వ్యయం తగ్గుతుంది. ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి ఉన్న రైతులకు తమ సిబ్బంది ద్వారా అవగాహన కల్పించి వారు పండించిన పంటకు మార్కెట్ చూపించడం జరుగుతుంది. ప్రకృతి సాగు ద్వారా పండించిన ధాన్యం బస్తాకు అదనంగా రూ.400 వస్తుంది. గతంలో 24వేల ఎకరాల్లో ఉండే సాగు రియల్ ఎస్టేట్, చెయ్యిల చెరువులతో 22,250 ఎకరాలకు తగ్గి పోయింది.

– ఐ.సత్య మండల వ్యవసాయాధికారి, సామర్లకోట

22న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

పెద్దాపురం: స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో 2023–24 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 22న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని పెద్దాపురం నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ కె.రామిరెడ్డి గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వారి అడ్మిట్ కార్డులను నవోదయ విద్యాలయ సమితి వెబ్‌సైట్‌లో సీబీఎస్ సీఐటీఎంఎస్.ఎన్ఐసీ.ఇన్/2033/జెఎన్‌వీఎ క్స్ఐ/అడ్మిట్ కార్డు అని నమోదు చేసి అడ్మిట్‌కార్డు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 22న ఉదయం 11 గంటల నుంచి 1.30 గంటల వరకు స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలో పరీక్షకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సామర్లకోట: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల వల్ల శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఏవీఎస్ డీఎస్ ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో పట్టణంలో విద్యుత్తు సరఫరా ఉండదని, అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని ఈఈ కోరారు.

జగన్ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు



కొండపల్లిలో కుల ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ తదితరులు

- జగనన్న సురక్ష కార్యక్రమాల్లో వక్తలు
- పెద్దాపురం, పిఠాపురం నియోజకవర్గాల్లో దరఖాస్తుదారులకు సర్టిఫికెట్ల పంపిణీ

కొత్తపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని జెడ్పీటీసీ గుబ్బల తులసీకుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం వాకతిప్ప గ్రామానికి సంబంధించి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలో 459 ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల పథకాలు అందని వారిని గుర్తించి జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు అందిస్తున్నారన్నారు. సీఎం జగన్ పాలనలో ప్రజలు సుభిక్షం ఉంటారని పలు పథకాలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల లబ్ధిదారులకు తెలియపరిచే బాధ్యత వలంటీర్లపై ఉందన్నారు. రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, గ్రామ సర్పంచి పాలాని దొరబాబు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి సుబ్బారావు, మండల ప్రత్యేకాధికారి పుష్పామణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, సచివాలయాల కన్వీనర్ ఉమ్మిడి జాన్, ఎంపీడీఓ అబ్రహం లింకన్, తహసీల్దారు జీవీఎస్ ప్రసాద్, గ్రామ సచివాలయ కన్వీనర్ దాకే రాజ్‌కుమార్, కుతుకుడుమిల్లి సర్పంచి కర్రి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



వాకతిప్పలో ధృవీకరణ పత్రాలు అందిస్తున్న ప్రజాప్రతినిధులు

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

పెద్దాపురం: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ గవరసాని సూరిబాబు, ఎంపీపీ పెంకే సత్యవతి, వైస్ ఎంపీపీ మిరియాల రాజా అన్నారు. గురువారం మండలంలోని కొండపల్లి గ్రామంలో సర్పంచ్ కొత్త చక్రరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామస్తులకు మంజూరైన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వారి చేతుల మీదుగా అందజేశారు. తహసీల్దార్ జితేంద్ర, ఎంపీడీఓ అశోక్‌కుమార్, గృహ సారథులు మండల కన్వీనర్ గోపు మురళి, ఎంపీటీసీ పోకనాటి నాగలక్ష్మి పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రామ్‌కుమార్

పి.వేమవరంలో..

సామర్లకోట: మండల పరిధిలోని పి.వేమవరంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంలో 216 మందికి 11 రకాల సర్టిఫికెట్లు అందజేసినట్టు తహసీల్దార్ ఎస్ఎల్‌వీ కుమారి తెలిపారు. మండల ప్రత్యేకాధికారి రామ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి సీఎం జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. నవరత్న పథకాలకు కావలసిన సర్టిఫికెట్లు ఉచితంగా అందజేస్తున్నట్టు తెలిపారు. సర్పంచ్ ఎలిశెట్టి నూకరత్నం, పంచాయతీ కార్యదర్శి బల్లియ్యకాపు, వైఎస్సార్ సీపీ నాయకుడు ఎలిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నిమిషాల్లో సమస్య పరిష్కారం

- గ్రామాల్లో స్పెషల్ డెస్క్‌ల ఏర్పాటు

కొత్తపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేనస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ప్రత్యేక ఫోకస్ పెట్టారు. సురక్ష కార్యక్రమాల్లో లబ్ధిదారులకు వేగంగా సులభంగా, ఉచితంగా అక్కడికక్కడే సర్టిఫికెట్లు మంజూరు చేసేలా స్పెషల్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. క్యాంపు జరిగే చోట రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్, సర్వీస్ రిక్వెస్ట్ డెస్క్‌లు, ఆధార్ క్యాంపు డెస్క్, జగనన్నకు చెబుదాం డెస్క్‌లను ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమానికి వచ్చిన ప్రజలను దరఖాస్తులు స్వీకరించి, సమస్యను పరిశీలించి, రిజిస్ట్రార్ చేసి, టోకెన్ నంబర్ ఇచ్చి సర్టిఫికెట్ అందజేస్తున్నారు. ఆధార్ కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానం అంతా నిమిషాల వ్యవధిలో జరిగిపోతోంది. ఈ చిత్రాలు గురువారంలో జరిగిన జగనన్న సురక్ష క్యాంపులో కనిపించాయి.



జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికెట్లు పంపిణీ చేసే డెస్క్

దోషరహిత ఓటర్ల జాబితా

- బీఎల్ఓలకు ఆర్డీఓ ఆదేశం

సామర్లకోట: తప్పులు లేని ఓటరు జాబితా తయారు కావడానికి బీఎల్ఓలు కృషి చేయాలని ఆర్డీఓ జె.సీతారామారావు అన్నారు. గురువారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన బీఎల్ఓల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బీఎల్ఓలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలన్నారు. వివాహమై అత్తవారింటికి వెళ్లిన వారిని గుర్తించాలని, అలాగే చనిపోయినవారి వివరాలను యజమానితో మాట్లాడి ఫారంపై సంతకం తీసుకోవాలని అన్నారు. ఒక వార్డు నుంచి మరో వార్డుకు బదిలీ అయిన వారిని కూడా గుర్తించాలని ఆయన సూచించారు. 18 ఏళ్లు నిండిన వారిని గుర్తించి నూతన ఓటరుగా చేర్చాలని వివరించారు. బీఎల్ఓల సర్వేను మున్సిపల్ నోడల్ అధికారులో తనిఖీలు చేయాల్సి ఉంటుందన్నారు. మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, టీపీఓ ఫణికుమార్, ఆర్వో పూడి రవిబాబు, మున్సిపల్ మేనేజరు అచ్యుతరాజు, బీఎల్ఓలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ సీతారామారావు

త్రుటిలో తప్పిన ప్రమాదం

- కల్వర్టుపై ఒరిగిపోయిన కళాశాల బస్సు

కొత్తపల్లి: కొత్తపల్లి– గోర్స రోడ్డులో గురువారం జరిగిన కళాశాల బస్సు ప్రమాదం త్రుటిలో తప్పింది. కాకినాడ నుంచి కొత్తపల్లి వైపు వస్తున్న సన్‌రైజ్ కళాశాల బస్సు కొమరగిరి శివారు వెంకటరాయపురం సమీపంలోని పంట కాలువపై ఉన్న కల్వర్టు వద్ద బస్సు వెనుక చక్రం కాలువలోకి జారిపోయింది. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. తల్లిదండ్రులకు విషయం తెలియడంతో హుటాహుటీన బస్సు వద్దకు చేరుకున్నారు. డ్రైవర్ చాకచక్యంగా బస్సును నిలిపివేయడంతో విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు. సుమారు 15 మంది విద్యార్థులు బస్సులో ఉన్నారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జేసీబీ సహాయంతో బస్సును బయటకు తీశారు.



కాలువలోకి జారిన కాలేజీ బస్సు

లాజర్‌కు ఆర్థిక సాయం

కొత్తపల్లి: స్థానిక అంబేడ్కర్ నగర్‌కు చెందిన సలాది లాజరు గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. లాజరుకు గురువారం సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపకుడు జ్యోతుల శ్రీనివాస్ నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కోనా క్రిష్ణ, ఆకుల శివ తదితరులు ఉన్నారు.



లాజర్‌కు ఆర్థిక సహాయం చేస్తున్న దృశ్యం

సాఫ్ట్‌వేర్ కొలువులకు విశ్వవ్యాప్త డిమాండ్

బాలాజీచెరువు: ప్రపంచ దేశాల్లో సాఫ్ట్‌వేర్ కొలువులకు మంచి డిమాండ్ ఉందని క్రిఫీ టెక్నాలజీ సీఈఓ కె.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆదిత్య మహిళ కళాశాలలో గురువారం కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో టెక్నోఫిల్లై నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టభద్రులై పట్టాలు పొందుతున్నా కమ్యూనికేషన్ స్కిల్ లేక ఉపాధి పొందలేకపోతున్నారని, కొత్త విషయాలు ఎప్పటికప్పుడు నేర్చుకోవాలన్నారు. భవిష్యత్‌లో ఏం జరుగుతుందనే భయం విడిచిపెట్టి ధైర్యంగా ముందుకువెళ్లాలన్నారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ బీఈవీఎల్ నాయుడు, ప్రిన్సిపాల్ కర్రి కరుణ, వైస్ ప్రిన్సిపాల్ నాగ శ్రీకాంత్, బీసీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

పిఠాపురం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మొగలి విమల

పిఠాపురం: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవ్ చౌదరి గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ కమిటీ గౌరవాధ్యక్షుడిగా ఎమ్మెల్యే పెండెం దొరబాబు, చైర్‌పర్సన్‌గా మొగలి విమలను నియమించారు. వీరితో పాటు మరో 19 మంది సభ్యులతో నూతన కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వ్యక్తి అదృశ్యం



రాజబాబు

పిఠాపురం: మాధవపురానికి చెందిన జి.రాజబాబు (43) ఈ నెల 1 నుంచి కనిపించడం లేదని పట్టణ పోలీసులకు అతని బంధువులు ఫిర్యాదు చేశారు. విజయవాడ వెళుతున్నట్టు ఇంటి వద్ద చెప్పి వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోగా ఆచూకీ తెలియరాలేదు. ఆచూకీ తెలిసిన వారు సీఐకి 94407 96523, ఎస్సైకి 94407 96560 నంబర్లలో సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు.

బధిర విద్యార్థులకు ఆహ్వానం

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): సాంబమూర్తినగర్‌లోని బధిరుల ఉన్నత పాఠశాలలో 1 నుంచి పదో తరగతి వరకూ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హెచ్ఎం డేవిడ్‌రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 79898 44134 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

విద్యుత్ స్తంభానికి రక్షణ గోడలా!



విద్యుత్ స్తంభాలు ఉండగానే సాగుతున్న నిర్మాణ పనులు

సామర్లకోట: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని మెహర్ కాంప్లెక్స్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ప్రధాన డ్రైనులో విద్యుత్తు స్థంబాలను అలాగే ఉంచేసి డ్రైను నిర్మిస్తున్నారు. ఈ ప్రాంతంలో డ్రైను శిథిలం కావడంతో, డ్రైను, కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. దాంతో 10 రోజులుగా ఈ పనులు జరుగుతున్నాయి. కాగా నిర్మాణ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు అడ్డుగా ఉన్నాయి. అధికారులు వాటిని తొలగించకుండానే నిర్మాణం చేస్తున్నారు. వీటివల్ల నీటి ప్రవాహానికి ఇబ్బందే కాకుండా, విద్యుత్ సంబంధ ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. డ్రైన్‌లో ఉన్న రెండు విద్యుత్ స్తంభాలను తొలగించి ఖాళీ ప్రదేశంలో ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పెంపుడు జంతువులకు వ్యాధి నిరోధక టీకాలు

పశుసంవర్ధక శాఖ ఏడీ టీఎస్ రమేష్‌చంద్ర

పిఠాపురం: తమ పెంపుడు జంతువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడీ టీఎస్ రమేష్‌చంద్ర తెలిపారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా గురువారం పిఠాపురం ఏరియా పశువుల ఆస్పత్రుల్లో పెంపుడు జంతువులకు ర్యాబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువులు కరవడం వల్ల మనుషులకు సోకే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జంతువులకు ర్యాబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నామని వారం రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పిఠాపురం, మల్లాం, కొత్తపల్లి, నాగులాపల్లి, కొమరగిరి తదితర గ్రామాల్లో పశువుల ఆస్పత్రుల్లో పెంపుడు కుక్కలకు ర్యాబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు పీబీ రంజిత్‌సింగ్, సందీప్‌రెడ్డి, టి.శ్రీమన్నారాయణ, సోని తదితరులు పాల్గొన్నారు.



కుక్కలకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏఆర్వీ పంపిణీ

సామర్లకోట: జిల్లా లయన్స్ క్లబ్‌లో సామర్లకోట క్లబ్ ఉత్తమ క్లబ్‌గా గుర్తింపు పొందిందని క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ లింగమల్లు కృష్ణమూర్తి అన్నారు. స్థానిక మండల పశువైద్య కేంద్రంలో జునోసిసి డే సందర్భంగా లయన్స్ క్లబ్, ఏరియా పశువైద్య కేంద్రం సంయుక్తంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యాక్సిన్‌ను ఉచితంగా అందజేస్తున్న క్లబ్ మాజీ అధ్యక్షుడు సింగవరపు సత్యనారాయణను అభినందించారు. పశుసంవర్ధక శాఖ డీడీ ఆర్.వెంకటేశ్వరరావు కుక్కల పెంపకంలో జాగ్రత్తలను వివరించారు. పశుసంవర్ధక శాఖ ఏడీ పీవీవీ వరప్రసాద్ జూనోసిస్ డే ప్రాధాన్యాన్ని వివరించారు. ఏడీ దాక్టరు మనోజ పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్షుడు కానుబోయిన విజయకృష్ణ అధ్యక్షత వహించగా రీజనల్ చైర్మన్ చిత్తూలూరి శ్రీదేవి, జోనల్ చైర్మన్ గణేష్ ప్రసాద్, సామర్లకోట క్లబ్ కార్యదర్శి ఎస్ఆర్ వైవీఆర్ ప్రసాద్, కోశాధికారి బడుగు బాబీ, లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు చిత్తూలూరి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



కుక్కకు ఏఆర్వీ వేస్తున్న వైద్యులు

ఉడిపి స్వామీజీలకు ఘన స్వాగతం



మఠాన్ని సందర్శించిన ఉడిపి స్వామీజీలు

బోట్‌క్లబ్: ఉడిపి పుత్తిగె మఠ స్వామీజీలు సుగుణేంద్ర తీర్థ, సుశీంద్రతీర్థ స్వామీజీలకు గురువారం రాత్రి కాకినాడలో ఘన స్వాగతం లభించింది. స్థానిక రాఘవేంద్ర స్వామి మఠ ప్రాంగణంలో మఠ కమిటీ అధ్యక్షుడు కె.భగీరథ శర్మ, ప్రతినిధులు ఆయనకు పాదపూజ చేసి స్వాగతం పలికారు. గురువుల అనుగ్రహం ప్రతి ఒక్కరికీ తప్పనిసరని స్వాములు అన్నారు. మఠ ప్రతినిధి వెంకటేష్ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం సుదర్శనహోమం, స్వామీజీచే ముద్రా ధారణ, పీఠపూజ, సామూహిక పాదపూజ, అనంతరం కోటి గీతా లేఖన యజ్ఞ కార్యక్రమం స్వామిజీ ప్రసంగం ఉంటాయన్నారు. ప్రధాన అర్చకులు రవీంద్రభట్, కాకినాడ మధ్వ యువజన కమిటీ అధ్యక్షుడు యాతగిరి మధ్వేష్ పాల్గొన్నారు.

అల్లూరి కళా సేవలు ఆదర్శనీయం

- నాటక పరిషత్ గౌరవ అధ్యక్షుడు భామిరెడ్డి
- ఉభయ తెలుగురాష్ట్రాల నాటిక పోటీలు ప్రారంభం
- ఆకట్టుకొన్న ప్రక్షాళన నాటిక

కాకినాడ కల్చరల్: అల్లూరి సీతారామరాజు నాటక పరిషత్ కళా సేవలు ఆదర్శనీయమని సంఘసేవకులు, పరిషత్ గౌరవ అధ్యక్షుడు కర్రి భామిరెడ్డి అన్నారు. స్థానిక సూర్యకళామందిర్‌లో పరిషత్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. సభకు పరిషత్ అధ్యక్షులు కర్రి అచ్యుతరామారెడ్డి అధ్యక్షత వహించారు. ఔత్సాహిక కళాకారులను ప్రోత్సహించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని పరిషత్ వ్యవస్థాపక కార్యదర్శి పంపన దయానందబాబు అన్నారు. శనివారం జరిగే నాటిక పోటీలను విజయవంతం చేయాలని పంపన కోరారు. ముందుగా సాహితీ పీఠం, సాగరప్రవంతి సంస్థల సంయుక్త నిర్వహణలో 'అన్నదాత' అంశంపై కవి సమ్మేళనం నిర్వహించారు. కవులు మార్ని జానకిరామ్‌చౌదరి, కారుప్రోలు గౌరినాయుడు, చెరుకువాడ సత్యనారాయణ సమ్మేళనంలో పాల్గొన్నారు. తరువాత ఉషోదయ కళానికేతన్ (కత్రపాడు) సమర్పణలో చెరుకూరి సాంబశివరావు దర్శకత్వంలో ప్రదర్శించిన 'ప్రక్షాళన' నాటిక ప్రేక్షకలను విశేషంగా ఆకట్టుకొంది. సమాజంలో ఆడవాళ్లపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలను ఎలా ఎదుర్కొనాలో ప్రదర్శించారు. తదుపరి గానగంధర్వుల స్వరాభిషేకం పేరుతో సినీ సంగీత విభావరి జరిగింది. గాయకులు బాలు, రమణ, మురళీ, సుశీల, చిన్నారి ఆలపించిన సినీ గీతాలు అలరించారు.



కవి సమ్మేళనంలో మాట్లాడుతున్న కవి మార్ని జానకిరామ్‌చౌదరి తదితరులు